సంపుటి :02 సంచిక :283 పేజీలు :06 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

బుధవారం 21, జనవరి 2026

- ప్రభాకర్ రావు నియమాకంలో మీ పాత్ర ఏంటంటూ ఆరా
- ఫోన్ ట్యాపింగ్‌కు ఎవరు ఆదేశాలిచ్చారంటూ ప్రశ్నలు
- బొగ్గు కుంభకోణం బయటపెట్టినందుకే వేధింపులు: హరీశ్‌రావు

02

# 7 గంటలు.. 50 ప్రశ్నలు

ఫోన్ ట్యాపింగ్ విచారణలో హరీశ్‌రావుకు సిట్ ప్రశ్నల వర్షం





## నైనీ బ్లాక్

# చిచ్చు

సింగరేణి బొగ్గు గని టెండర్ల విషయంలో రాజకీయ రగడ

- కలకలం రేపిన మీడియా కథనాలు..
- ఓ మంత్రి వ్యక్తిగత విషయాల ప్రసారం
- కంపెనీలకు సైట్ విజిట్ సర్టిఫికెట్ తప్పనిసరి.. అని రాష్ట్ర ప్రభుత్వ హుకుం
- అనుకూలమైన వ్యక్తులకు టెండర్లు కట్టబెట్టేందుకే ఈ నిబంధన అని ప్రతిపక్షాల ఆరోపణ
- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి లక్ష్యంగా విమర్శనాస్త్రాలు
- టెండర్లపై సీబీఐ విచారణ చేపట్టాలని కేంద్రానికి లేఖలు

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వ్యవహారం పెను తుపాను రేపుతున్నది. ఒడిశాలోని అంగూల్ జిల్లా నైనీ బ్లాకులో ఓవర్ బర్డెన్ తొలగింపు, బొగ్గు ఉత్పత్తి పనులకు సింగరేణి సంస్థ టెండర్లు పిలిచింది. సుమారు రూ.1,600 కోట్ల విలువైన ఈ కాంట్రాక్టు దక్కించుకునే సంస్థలు విధిగా గనిని సందర్శించి సర్టిఫికేట్ పొందాలనే నిబంధన వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. తమకు కావాల్సిన సంస్థలకే పనులు కట్టబెట్టేందుకే ప్రభుత్వ పెద్దలు ఇలాంటి నిబంధనలు పెట్టారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

ఈ వ్యవహారం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వారికి సన్నిహితంగా ఉండే కంపెనీలకు ఈ కాంట్రాక్టు దక్కేలా సీఎం, డిప్యూటీ సీఎం చక్రం తిప్పారని విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి బంధువులకు చెందిన సంస్థలకు లబ్ధి చేకూర్చేలా నిబంధనలు మార్చారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు గుప్పిస్తున్నారు. గత ప్రభుత్వాలు అమలు చేయని సైట్ విజిట్ సర్టిఫికేట్ విధానాన్ని, ఈ ప్రభుత్వం తీసుకురావడాన్ని ఆయన తప్పుబడుతున్నారు.

-అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

02



# నితిన్ నబీన్ నా బాస్

- నేను కేవలం కార్యకర్తను..
- ప్రధాని మోదీ వ్యాఖ్యలు!
- బీజేపీ కొత్త అధ్యక్షుడిగా నితిన్ నబిన్ బాధ్యతల స్వీకారం

05

# లేదిక.. క్షణం తీరిక !

- మున్సిపల్ ఎన్నికల్లో పట్టుకోసం ఎమ్మెల్యేల వ్యూహాలు
- వార్డుల్లో అభ్యర్థుల ఎంపికపై నజర్
- ఏ శుభకార్యమైనా.. చిన్న ప్రభుత్వ కార్యక్రమమైనా ప్రత్యక్షం
- కొన్నిచోట్ల ఎమ్మెల్యేలకు చేదు అనుభవం
- ఎన్నికలప్పుడే గుర్తొస్తామా.. అంటూ ప్రజల నీలదీత
- తాజాగా మానుకోట ఎమ్మెల్యేకు చుక్కెదురు




02



# వాహనదారులకు ఊరట

- చలాన్ల కోసం బలవంతం చేయొద్దు!
- బైక్ కీలు లాక్కోవడం, అడ్డగించడం చట్టవిరుద్ధం
- స్వచ్ఛందంగా కడితేనే తీసుకోండి.. లేదంటే నోటీసులు ఇవ్వండి
- పోలీసుల వసూళ్లపై తెలంగాణ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు

05

# మేడారానికి సింగరేణి రెస్క్యూ టీంలు

జెండా ఊపి ప్రారంభించిన జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి

05

# నైనీ బ్లాక్ చిచ్చు

- సింగరేణి బొగ్గు గని టెండర్ల విషయంలో రాజకీయ రగడ
- కలకలం రేపిన మీడియా కథనాలు.. ఓ మంత్రి వ్యక్తిగత విషయాల ప్రసారం
- కంపెనీలకు సైట్ విజిట్ సర్టిఫికెట్ తప్పనిసరి.. అని రాష్ట్ర ప్రభుత్వ హుకుం
- అనుకూలమైన వ్యక్తులకు టెండర్లు కట్టబెట్టేందుకే ఈ నిబంధన అని ప్రతిపక్షాల ఆరోపణ
- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి లక్ష్యంగా విమర్శనాస్త్రాలు
- టెండర్లపై సీబీఐ విచారణ చేపట్టాలని కేంద్రానికి లేఖలు



### - డిప్యూటీ సీఎం ఖండన

మీడియాలో వచ్చిన కథనాలు కేవలం అసత్య ప్రచారమని తాజాగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖండించారు. తనపై వస్తున్న ఆరోపణలు కట్టుకథలని, పిట్ట కథలను ఆయన కొట్టిపడేశారు. టెండర్ల నిబంధనలను సింగరేణి బోర్డు నిర్ణయిస్తుందని, ఇందులో మంత్రుల జోక్యం ఉండదని వివరణ ఇచ్చారు. అయినప్పటికీ అనుమానాలకు తావులేకుండా నైనీ బ్లాక్ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కొత్తగా పారదర్శక పద్ధతిలో మళ్లీ టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా కొన్ని సంస్థలు పని చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ వివాదం ఢిల్లీ స్థాయికి చేరింది. సింగరేణి టెండర్లలో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలని ప్రతిపక్షాలు కేంద్రానికి లేఖలు రాశాయి. కేంద్ర బొగ్గు శాఖ కూడా ఈ వ్యవహారంపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. టెండర్ల రద్దుతో తాత్కాలికంగా వివాదం సద్దుమణిగినట్లు కనిపిస్తున్నా రాజకీయంగా మాత్రం సెగలు కొనసాగుతూనే ఉన్నాయి.

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వ్యవహారం పెను తుపాను రేపుతున్నది. ఒడిశాలోని అంగూల్ జిల్లా నైనీ బ్లాకులో ఓవర్ బర్డెన్ తొలగింపు, బొగ్గు ఉత్పత్తి పనులకు సింగరేణి సంస్థ టెండర్లు పిలిచింది. సుమారు రూ.1,600 కోట్ల విలువైన ఈ కాంట్రాక్టు దక్కించుకునే సంస్థలు విధిగా గనిని సందర్శించి సర్టిఫికెట్ పొందాలనే నిబంధన వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. తమకు కావాల్సిన సంస్థలకే పనులు కట్టబెట్టేందుకే ప్రభుత్వ పెద్దలు ఇలాంటి నిబంధనలు పెట్టారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ వ్యవహారం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వారికి సన్నిహితంగా ఉండే కంపెనీలకు ఈ కాంట్రాక్టు దక్కేలా సీఎం, డిప్యూటీ సీఎం చక్రం తిప్పారని విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి బంధువులకు చెందిన సంస్థలకు లబ్ధి చేకూర్చేలా నిబంధనలు మార్చారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు గుప్పిస్తున్నారు. గత ప్రభుత్వాలు అమలు చేయని సైట్ విజిట్ సర్టిఫికేట్ విధానాన్ని, ఈ ప్రభుత్వం తీసుకురావడాన్ని ఆయన తప్పుబడుతున్నారు.

### - మీడియా సంస్థల ప్రమేయం

నైనీ బ్లాక్ వివాదంలో మీడియా సంస్థల ప్రమేయం కూడా ఉందనే చర్చ పెద్ద ఎత్తున జరుగుతున్నది. ఒక ప్రముఖ మీడియా సంస్థకు చెందిన ప్రతినిధులు ఈ టెండర్ల ప్రక్రియలో భాగస్వాములయ్యారని కొన్ని ప్రధాన పత్రికలు కథనాలు ప్రచురించాయి. దీనికి ప్రతిచర్యగా సదరు మీడియా సంస్థ కూడా మంత్రులపై ప్రతికూల కథనాలు ప్రసారం చేసిందని ప్రచారం జరుగుతున్నది. ఒక మంత్రికి సంబంధించిన వ్యక్తిగత విషయాలపై కథనాలు రావడం, ఆ తర్వాత పాత్రికేయుల అరెస్టులు జరగడం వంటి పరిణామాలు రాష్ట్రంలో ఉత్కంఠ రేకెత్తించాయి. మీడియా యుద్ధం కాస్తా ఇప్పుడు ప్రభుత్వ పెద్దల మధ్య విభేదాలుగా మారినట్లు కనిపిస్తోంది.

### - భగ్గుమన్న విపక్షాలు

నైనీ బ్లక్ టెండర్లను రద్దు చేయడం ద్వారా ప్రభుత్వం తన తప్పును ఒప్పేసుకుందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. కేవలం రద్దు చేస్తే సరిపోదని, ఈ కుంభకోణం వెనుక ఉన్న అసలు సూత్రధారులను తేల్చాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకే సంస్థకు లబ్ధి చేకూర్చేలా నిబంధనలు ఎలా రూపొందించారో వివరణ ఇవ్వాలని కోరుతున్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వానికి, విజిలెన్స్ కమిషన్ కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. మీడియా సంస్థల మధ్య పోరు ఇంకా కొనసాగుతూనే ఉంది. అరెస్ట్ అయిన జర్నలిస్టుల విషయంలో జర్నలిస్ట్ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సోషల్ మీడియాలో కూడా ఈ బొగ్గు బ్లాక్ వ్యవహారంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ప్రభుత్వ పెద్దల మధ్య విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న వార్తలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. అంతా సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని మంత్రులు క్లారిటీ ఇచ్చారు. మొత్తానికి టెండర్ల ప్రక్రియ ఆలస్యం కావడం వల్ల సింగరేణి సంస్థకు నష్టం వాటిల్లుతోందని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. నైనీ బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైతే సంస్థకు భారీగా ఆదాయం వస్తుంది. ఇప్పుడు వివాదాల వల్ల ఈ ప్రక్రియ వెనక్కి వెళ్లింది. సాధ్యమైనంత త్వరగా టెండర్లు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలని సింగరేణి యాజమాన్యం భావిస్తోంది.




# లేదిక.. క్షణం తీరిక !

- మున్సిపల్ ఎన్నికల్లో పట్టుకోసం ఎమ్మెల్యేల వ్యూహాలు
- వార్డుల్లో అభ్యర్థుల ఎంపికపై నజర్
- ఏ శుభకార్యమైనా.. చిన్న ప్రభుత్వ కార్యక్రమమైనా ప్రత్యక్షం
- కొన్నిచోట్ల ఎమ్మెల్యేలకు చేదు అనుభవం
- ఎన్నికలప్పుడే గుర్తొస్తామా.. అంటూ ప్రజల నిలదీత
- తాజాగా మానుకోట ఎమ్మెల్యేకు చుక్కెదురు

అక్షరదర్బార్, వరంగల్
తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 మున్సిపాలిటీల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు పచ్చజెండా ఊపింది. రిజర్వేషన్ల ప్రక్రియ కూడా పూర్తయింది. ఎన్నికల సంఘం కూడా ఫిబ్రవరిలో ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసే దిశగా అడుగులు వేస్తున్నది. దీంతో ఆశావహుల సందడి మొదలైంది. ఎన్నికలు పార్టీ గుర్తులపై జరుగుతుండటంతో స్థానిక ఎమ్మెల్యేలు రంగంలోకి దిగారు. తమ నియోజకవర్గాల్లో పట్టు నిలుపుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికార పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలను పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయలేదని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మందలించిన నేపథ్యంలో, సదరు ఎమ్మెల్యేలు ఈసారి జాగ్రత్త పడుతున్నారు.

- అభ్యర్థుల ఎంపికపై దృష్టి

వార్డుల వారీగా అభ్యర్థుల ఎంపికపై ఎమ్మెల్యేలు దృష్టి సారించారు. గెలుపు గుర్రాలను అన్వేషించే పనిలో నిమగ్నమయ్యారు. ఎన్నికల కోలాహలంతో నాయకులు ఇప్పుడు నిరంతరం ప్రజల మధ్యే గడుపుతున్నారు. ఏ చిన్న ప్రభుత్వ కార్యక్రమం జరిగినా హాజరవుతున్నారు. శుభకార్యాలకు వెళ్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలు వేగవంతం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వార్డుల్లో పర్యటిస్తున్నారు. ఓటర్లతో మమేకమయ్యేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జులు సైతం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తున్నారు. తమ అభ్యర్థులను గెలిపించుకోవాలని వ్యూహాలు రచిస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యేలకు కొన్నిచోట్ల చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. ఎన్నికలు వచ్చినప్పుడే తమ ప్రాంతం గుర్తుకొస్తుందా అంటూ జనం ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు.

### మానుకోట ఎమ్మెల్యేకు చేదు అనుభవం

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో తాజాగా ఎమ్మెల్యే మురళీనాయక్‌కు చేదు అనుభవం ఎదురైంది. పట్టణంలోని 16వ వార్డులో అభివృద్ధి పనుల ప్రారంభించేందుకు మంగళవారం ఎమ్మెల్యే వెళ్లారు. ఎమ్మెల్యేను స్థానిక మహిళలు అడ్డుకున్నారు. రెండేళ్లుగా తమ సమస్యలు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఓట్ల కోసం ఇప్పుడు వస్తున్నారా అంటూ మండిపడ్డారు. ఎమ్మెల్యే వాహనాన్ని చుట్టుముట్టి నిరసన తెలిపారు. నాయకుల రాకపై అసహనం వ్యక్తం చేశారు.

# 7 గంటలు.. 50 ప్రశ్నలు

- ఫోన్ ట్యాపింగ్ విచారణలో హరీశ్‌రావుకు సిట్ ప్రశ్నల వర్షం
- ప్రభాకర్ రావు నియామకంలో మీ పాత్ర ఏంటంటూ ఆరా
- ఫోన్ ట్యాపింగ్‌కు ఎవరు ఆదేశాలిచ్చారంటూ ప్రశ్నలు
- బొగ్గు కుంభకోణం బయటపెట్టినందుకే వేధింపులు: హరీశ్‌రావు

అక్షరదర్బార్, హైదరాబాద్
ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రి, బీఆర్ ఎస్ నేత హరీశ్‌రావును మంగళవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు సుమారు ఏడు గంటల పాటు విచారించారు. ఈ సందర్భంగా అధికారులు దాదాపు యాభై ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. ముఖ్యంగా స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతో ఉన్న సంబంధాలపై హరీశ్‌రావును ఆరా తీశారు. ప్రభాకర్ రావును ఎస్ఐబీ చీఫ్ పదవిలో నియమించడంలో మీ పాత్ర ఉందా అని ప్రశ్నించారు. ప్రణీత్ రావు వంటి అధికారులకు ఫోన్ ట్యాపింగ్ ఆదేశాలు మీరే ఇచ్చారా అని నిలదీశారు. గత ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతల ఫోన్లను ఎందుకు విన్నారని ఆరా తీశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఫిర్యాదుపై కూడా వివరణ కోరారు. ట్యాపింగ్ వ్యవహారం మీకు ముందే తెలుసా అని అధికారులు ప్రశ్నించారు. దీనికి హరీశ్‌రావు చాలా నేరుగా సమాధానాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. తనకు ఎలాంటి అక్రమ ట్యాపింగ్ వ్యవహారాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ కక్షతోనే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంలోని కొందరు అధికారులే కావాలని తమను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. చట్ట ప్రకారం విచారణకు సహకరిస్తానని చెబుతూనే అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. విచారణ మధ్యలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభాకర్ రావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే ఈ విచారణ సాగినట్లు పోలీసులు చెబుతున్నారు. ఒక ప్రైవేట్ మీడియా సంస్థ ఎండీ శ్రవణ్ రావు ఇచ్చిన సమాచారాన్ని కూడా అధికారులు ప్రస్తావించారు. ట్యాపింగ్ కోసం ప్రత్యేక పరికరాలను విదేశాల నుంచి తెప్పించిన విషయంపై హరీశ్‌రావును ప్రశ్నించారు. నిధుల కేటాయింపులో మీ ప్రమేయం ఉందా అని ఆరా తీశారు. గత ప్రభుత్వ హయాంలో డేటా ధ్వంసం చేసిన తీరుపై కూడా ప్రశ్నలు వేశారు. ఇలాంటి ప్రశ్నలకు హరీశ్‌రావు తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. సింగరేణి బొగ్గు గనుల టెండర్లలో కుంభకోణాన్ని తాను బయటపెట్టినందుకే ఈ నోటీసులు ఇచ్చారని హరీశ్‌రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. తన విచారణను ప్రత్యక్ష ప్రసారం చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. అంతా పారదర్శకంగా ఉంటే రహస్య విచారణ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. న్యాయవాదులను లోపలికి అనుమతించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ ముగిసిన తర్వాత బయటకు వచ్చి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. అనంతరం హరీష్ రావు తెలంగాణ భవన్ కు చేరుకున్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగొద్దు

**–ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్**



అక్షర దర్బార్, ములుగు జిల్లా ప్రతినిధి: మేడారం మహా జాతర–2026కు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, సురక్షితంగా అమ్మవార్ల దర్శనం కల్పించే బాధ్యత పోలీసులతో పాటు మేడారం పూజారులు, అభ్యుదయ యువతపై ఉందని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ తెలిపారు. మేడారం అమ్మవార్ల పూజారులు, అభ్యుదయ యువతతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. మండమెలిగే పండుగ ప్రారంభం నుంచి జాతర ముగిసే వరకు లక్షలాది భక్తులు తరలివస్తారని, భక్తుల భద్రత, సౌకర్యాల కోసం పోలీస్ యంత్రాంగానికి అందరూ సహకరించాలని కోరారు. జాతర సమయంలో పూజారులు, యువత ఎదుర్కొనే సమస్యలపై కూడా చర్చించి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, పసర సీఐ దయాకర్, ఎస్బీఐ ఇన్స్పెక్టర్ శంకర్, మేడారం ఎస్హెచ్ఓ కమలాకర్, మేడారం పూజారులు, అభ్యుదయ యువత పాల్గొన్నారు.



## ఘోర రోడ్డు ప్రమాదం

**చెట్టును ఢీకొన్న బైక్.. ఇద్దరు యువకుల మృతి**

అక్షర దర్బార్, మల్హర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలో మంగళవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రుద్రారం గ్రామపంచాయతీ చిగురుపల్లి గ్రామ శివారులో అతివేగంగా వెళ్తున్న బైక్ రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో కిషన్ రావుపల్లి గ్రామానికి చెందిన ఉషకమల్ల రాజకుమార్, మహాముత్తారం మండలం పోలారం గ్రామానికి చెందిన బట్టు వంశీ అక్కడికక్కడే మృతి చెందారు. వీరితో పాటు ప్రయాణిస్తున్న బోర్లగూడెం గ్రామానికి చెందిన వాంకుడోత్ వినోద్ తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న కొయ్యూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఓదెలుకు జాతీయ సాహిత్య పురస్కారం

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలం గుడిపహాడ్ గ్రామానికి చెందిన గురుకుల ఉపాధ్యాయుడు డా. కుమ్మరి ఓదెలుకు కాళోజీ నారాయణరావు జాతీయ సాహిత్య స్ఫూర్తిరత్న పురస్కారం లభించింది. హన్మకొండ జిల్లా వెలేరు తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం మరియు జూనియర్ కళాశాలలో తెలుగు భాషోపాధ్యాయులుగా పనిచేస్తున్న డా. ఓదేలు, గ్రామీణ పేద విద్యార్థులకు సుదీర్ఘకాలంగా తెలుగు భాష, సంస్కృతి, సాంప్రదాయాలు, మానవతా విలువలను బోధిస్తూ అనేక మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారని గ్రామస్తులు తెలిపారు. ఆయన విద్యా, సాహిత్య రంగాల్లో చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కిందని పేర్కొన్నారు. సాహిత్య రంగంలో డా. కుమ్మరి ఓదేలు చేస్తున్న కృషికి గాను ఈ జాతీయ పురస్కారాన్ని ప్రకటిస్తూ వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ నుంచి లేఖ అందినట్లు తెలిపారు. త్వరలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించే కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేస్తారని నిర్వాహకులు వెల్లడించారు.

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**–జెడ్పీ సీఈఓ పురుషోత్తం**



అక్షరదర్బార్, మరిపెడ:
మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జెడ్పీ సీఈఓ డి. పురుషోత్తం అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామడుగు విజయనాథ్‌తో కలిసి రిసోర్స్ పర్సన్ మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 1,216 మంది మహిళా వీధి విక్రయదారులకు ప్రభుత్వం ద్వారా సుమారు రూ.1.24 కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధిలో ముందడుగు వేయాలని, పొదుపు అలవాటు పెంపొందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో మెప్మా డీఎంసీ విజయలక్ష్మి, షమీమ్, పులి ఉమా, గంధసిరి ఉమ, రాజేశ్వరి, రజిత, పార్వతి, ఉమారాణి, లక్ష్మి, స్వరూప, సరిత, మమత మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్పీ నేతల పరామర్శ..



అక్షర దర్బార్, చిట్యాల : ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్ చిట్యాల మండలంలోని వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన పుల్ల సందీప్–పూజ దంపతుల కుమారుడు ఆర్యన్ మహారాజ్ మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం రామ్‌నగర్ కాలనీకి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు సరిగోమ్ముల మొగిలి ప్రమాదంలో గాయపడగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన గుర్రపు రామస్వామి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్‌తో పాటు మాదిగ జాగృతి సంఘం జిల్లా నాయకులు దొమ్మటి రవీందర్, డీఎస్పీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజ్, మండల అధ్యక్షులు పర్లపెల్లి కుమార్, ఉపాధ్యక్షులు పుల్ల అశోక్, కార్యదర్శి మట్టెవాడ కుమార్, కోశాధికారి రత్న రమేష్, చిట్యాల విజయ్ కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం – ఇందులోనే మండలంలోని మర్లగూడెం గ్రామానికి చెందిన మట్టి రవిశంకర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పార్టీ శ్రేణులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకటాపురం ఏసి మరిగూడెం సర్పంచులు తాటి సరస్వతి శిరిడి రాజేశ్వరి పిఏసిఎస్ చైర్మన్ మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చేయడం సాంబశివరావు అధికార ప్రతినిధి శ్రీరాములు రమేష్ కాంగ్రెస్ నాయకులు గుండమల్ల కిరణ్,దర్ర రవి, వేల్పుల రామ కుమార్,యన్నమల్ల మోహన్, మనోజ్, సాగర్, మల్లికార్జున్, మహేష్ తదితరులు పాల్గొన్నారు



## నర్సంపేట వెనుకబాటుకు బీఆర్ఎస్, కాంగ్రెస్సే కారణం

**–డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

అక్షర దర్బార్, నర్సంపేట : పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో నర్సంపేటను దోచుకున్నారని, అదే బాటలో ప్రస్తుతం కాంగ్రెస్ కూడా లూటీ చేస్తోందని బీజేపీ నర్సంపేట ఇంచార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. నర్సంపేట బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆశలకు విరుద్ధంగా రెండు పార్టీలు అవినీతిపరమైన పాలన చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగులు అంబేద్కర్, బిజెపి సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, కుంభం కోమల్ రెడ్డి,మల్యాల వినయ్ కుమార్, జూలూరి మనీష్ గౌడ్, ఆబోతు రాజు యాదవ్, బాల్నే జగన్,పంజాల శ్రీరామ్, కొంపల్లి రాజు, శీలం సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు గంగిడి మహేందర్ రెడ్డి, పొదిల్ల రామచందర్, పోనుగోటి రవీంద్ర చారి,నూనె రంజిత్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శులు చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్, మాస్ శివ, అశోక్, ఎస్టి మోర్చా నాయకులు బానోత్ రాజేందర్, బొంతరబోయిన రమేష్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, మరియు జిల్లా నాయకులు పట్టణ నాయకులు యువమోర్చా నాయకులు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు




## సీఎం కప్ పోటీలు క్రీడా ప్రతిభకు దోహదం

**–భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్, భూపాలపల్లి : సీఎం కప్ పోటీలు గ్రామీణ, పట్టణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ టార్చ్ ర్యాలీకి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై టార్చ్‌ను వెలిగించి, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడాకారులను గ్రామ స్థాయి నుంచే గుర్తించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తోందని తెలిపారు.

## బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా
# తక్కళ్లపల్లి రవీందర్ రావు



అక్షర దర్బార్, నర్సంపేట : బీఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా తక్కలపల్లి రవీందర్ రావును నియమిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల జారీ చేశారు. ఖానాపురం మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ నేత తక్కలపల్లి రవీందర్ రావుకు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియామక పత్రాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కేటీఆర్‌కు, పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నర్సంపేట గడ్డపై బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



# మున్సిపల్ చైర్మన్ బీజేపీదే
## ఎర్రబెల్లి ప్రదీప్ రావు ధీమా

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి చైర్మన్ పదవిని కైవసం చేసుకుంటుందని మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో 22 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత వేముల ఆంజనేయులు బీజేపీలో చేరారు. కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పరకాల బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరికోల్–వేములపల్లి రోడ్డు పూర్తి
## రైతుల సంబరాలు..
## ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు



అక్షర దర్బార్, పరకాల: వరికోల్ గ్రామం నుండి వేములపల్లి శివారు వరకు బీటీ రోడ్డు పనులు పూర్తికావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి ఆధ్వర్యంలో నల్లచెరువు బతుకమ్మ విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ రోడ్డు వల్ల వ్యవసాయ భూములకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు డైగా రాజు, యువ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక కూపన్లు ఇవ్వాలి
## –సీపీఐ జిల్లా కార్యదర్శి వంగర సాంబయ్య



అక్షర దర్బార్, శాయంపేట: గత రెండు నెలలుగా ఇసుక రవాణా కూపన్లు లేక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి వంగర సాంబయ్య అన్నారు. ఇంటి నిర్మాణ పనుల కోసం ఇసుక తెచ్చుకునే సమయంలో రెవెన్యూ, పోలీస్ అనుమతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, కొందరు తెప్పించేందుకు ప్రయత్నిస్తే పోలీసులు ఇసుకను సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను మండల ప్రజాపరిషత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వెంటనే లబ్ధిదారులకు ఇసుక కూపన్లు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి
## –ఎంపీడీవో క్రాంతి కుమార్

అక్షర దర్బార్, మల్హర్: గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో క్రాంతి కుమార్ అన్నారు. తాడిచర్ల, రుద్రారం, ఎడ్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన సీఎం కప్–2026 క్రీడా పోటీలను ఆయన క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. క్రీడలు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందిస్తాయని, గ్రామీణ స్థాయి నుంచే జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

## నూతన విత్తన చట్టాన్ని
# ఉపసంహరించాలి
## –ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



అక్షర దర్బార్, వరంగల్ : కేంద్ర నూతన విత్తన చట్టం చిన్న రైతులకు హాని కలిగిస్తున్నందున, తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ జెడిఎ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, యూరియా అందకపోవడం సృష్టించిన ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న వ్యవసాయ అధికారులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబూరావు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్ జిల్లా నాయకులు ఐతమ్ నాగేష్ గాజుల వెంకటయ్య ఉప్పలయ్య కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి
## –మైసంపల్లి గ్రామ సర్పంచ్ వేముల ఇంద్ర దేవ్

అక్షర దర్బార్, దుగ్గొండి : ఉపాధి హామీ పనులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని మైసంపల్లి గ్రామ సర్పంచ్ వేముల ఇంద్ర దేవ్ తెలిపారు. సోమవారం దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత కలిగిన పనులను చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, ఉపాధి కూలీలు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నాగుర్ల పరామర్శ



అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి: మొగుళ్లపల్లి మండలంలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన బాలవేణి అంజి గౌడ్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. విషయాన్ని తన సన్నిహితుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు ( నవత వెంకన్న ) మంగళవారం బాధితుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్లపల్లి సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, మేదరమెట్ల గ్రామ మాజీ సర్పంచ్ కొనుకటి అరవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# సరోజనకు నివాళులర్పించిన గంట కళావతి

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని 12వ వార్డుకు చెందిన ఏరుకొండ అశోక్ తల్లి సరోజన మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి మంగళవారం సరోజన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# రిటైర్డ్ ఎంఈఓకు నివాళి..

అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ  చెన్న వెంకట నారాయణ హనుమకొండలో సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా వారి పార్థివ దేహాన్ని పరకాల మాజీ శాసనసభ్యులు మొలుగూరి బిక్షపతి సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండేల కొమురయ్య, సురేంద్ర చారి పాల్గొన్నారు.



# క్రికెట్ కిట్ల పంపిణీ

అక్షర దర్బార్ శాయంపేట : క్రీడలు కేవలం వినోదమే కాకుండా, మానసిక ప్రశాంతతకు, ఏకాగ్రతకు, ఆత్మవిశ్వాసానికి దోహదపడతాని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ప్రగతి సింగారం గ్రామ యువతకు క్రికెట్ కిట్ల పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ప్రశాంతతను, ఉల్లాసాన్ని అందిస్తాయని యువత తమ ఒత్తిడిని తగ్గించుకోవడానికి, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఒక గొప్ప మార్గమని సూచించారు. కార్యక్రమంలో బజరంగ్ యూత్ సభ్యులు, త్రిశూల్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు అద్దం పడుతున్న అక్షర దర్బార్
## కాంగ్రెస్ నేత పర్ణం మల్లారెడ్డి



అక్షరదర్బార్, పరకాల: ప్రజల సమస్యలను రాజకీయ పార్టీలకు, అధికార యంత్రాంగానికి స్పష్టంగా తెలియజేసే విధంగా వార్త కథనాలను ప్రచురిస్తూ అక్షర దర్బార్ పత్రిక విశిష్ట సేవలందిస్తోందని నడికూడ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ సమన్వయ సమితి నాయకులు పర్ణం మల్లారెడ్డి అన్నారు. మంగళవారం రాయపర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ రాజా జగత్ ప్రకాష్‌తో కలిసి అక్షర దర్బార్ పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీలకతీతంగా నిష్పక్షపాత వార్త కథనాలను ప్రచురిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో అక్షర దర్బార్ పత్రిక కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూ సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకుని వార్తలను అందిస్తున్న పత్రిక యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజాపక్షంగా నిలవాలని ఆకాంక్షించారు.



# శిక్షణతో విధుల్లో మరింత రాణించగలం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హనుమకొండ: పోలీస్ అధికారులు, సిబ్బంది మెరుగైన శిక్షణపూర్తి చేయడం ద్వారా అప్పగించిన పనుల్లో మరింత రాణించగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శివ కుమార్ హైదరాబాద్ యూసుఫ్ గూడలో నిర్వహించిన ఆరు నెలల ఆయుధ మరమ్మత్తుల శిక్షణ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేయడంతో శిక్షణా కేంద్రం నుంచి జారీచేసిన దృవీకరణ పత్రాన్ని సీపీ కానిస్టేబుల్ శివకుమార్ కు అందజేశారు. శిక్షణ నిర్వహించిన తీరుపై పోలీస్ కమిషనర్ కానిస్టేబుల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిబ్బందిలో నైపుణ్యం పెంపొందించే శిక్షణా తరగతులకు సిబ్బంది ఎంపిక చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు.

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ

## - ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హనుమకొండ: అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో సమిష్టి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇక్కడ 58వ డివిజన్ ఎన్జీవోస్ కాలనీలో చేపట్టనున్న పైపులైన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడమే లక్ష్యంగా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నితిన్ నబీన్ నా బాస్

- నేను కేవలం కార్యకర్తను..
- ప్రధాని మోదీ వ్యాఖ్యలు!
- బీజేపీ కొత్త అధ్యక్షుడిగా నితిన్ నబిన్ బాధ్యతల స్వీకారం



అక్షరదర్బార్, ఢిల్లీ : నబీన్ తనకు బాస్ అని, తాను ఒక సాధారణ పార్టీ కార్యకర్తనే అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం నితిన్ నబీన్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబిన్ ఈ తరంలో నిబద్ధత గల నేత అని అభివర్ణించారు. రేడియో నుంచి సమాచారం పొందే కాలం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడే కాలం వరకు ఎన్నో మార్పులను చూసిన తరానికి ఆయన ప్రతినిధి అని కొనియాడారు. పార్టీ వ్యవహారాల్లో ఆయన నిర్ణయాలే ఫైనల్ అని.. తాను కేవలం పార్టీ కార్యకర్తగా ఆయన ఆదేశాలను పాటిస్తానని చెప్పారు. దేశాభివృద్ధిలో రాబోయే 25 ఏళ్లు అత్యంత కీలకమని.. ఈ సమయంలో నితిన్ నబిన్ నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ గౌరవ ప్రదమైన సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లడంలో నితిన్ విజయం సాధిస్తారని మోదీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీతో పాటు పలువురు అగ్ర నేతలు పాల్గొన్నారు.

# మేడారానికి సింగరేణి రెస్క్యూ టీంలు

## - జెండా ఊపి ప్రారంభించిన జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి




అక్షరదర్బార్, భూపాలపల్లి: ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క-సారక్క జాతరలో భక్తులకు సేవలందించేందుకు సింగరేణి భూపాలపల్లి ఏరియా నుంచి రెస్క్యూ టీం, లైఫ్ సేవర్ స్విమ్మింగ్ సభ్యులు మంగళవారం బయలుదేరి వెళ్లారు. ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఈ బృందాలకు పచ్చజెండా ఊపి జాతర విధులకు పంపించారు. ఈ సందర్భంగా టీం సభ్యులతో జీఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జాతరలో గద్దెల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అక్కడ క్రమశిక్షణతో, గౌరవప్రదంగా విధులు నిర్వహించాలని సూచించారు. "ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో సింగరేణి రెస్క్యూ టీం ఎప్పుడూ ముందుంటుంది. ఏ చిన్న ప్రమాదం సంభవించినా తక్షణమే స్పందించి, సకాలంలో ప్రథమ చికిత్స అందించి ప్రాణాలు కాపాడాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా జంపన్న వాగు వద్ద విధులు నిర్వహించే స్విమ్మింగ్ టీమ్ సభ్యులు భక్తుల రక్షణకు పెద్దపీట వేయాలని జీఎం కోరారు. లోతైన ప్రదేశాలలోకి భక్తులు వెళ్లకుండా అప్రమత్తం చేయాలని, అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వహించి సింగరేణి సంస్థ పేరును నిలబెట్టాలని అన్నారు. కార్యక్రమంలో సింగరేణి రెస్క్యూ టీం సభ్యులు, లైఫ్ సేవర్ స్విమ్మింగ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపోల్ కు ముహూర్తం ఫిక్స్?

- 24 లేదా 27న ఎన్నికల నోటిఫికేషన్!
- ఫిబ్రవరి రెండో వారంలో పోలింగ్ కు అవకాశం



అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో పట్టణ పోరుకు నగారా మోగే సమయం ఆసన్నమైంది. రాష్ట్రంలోని 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు తుది దశకు చేరుకుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఈ నెల 24 లేదా 27వ తేదీన మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఓటర్ల తుది జాబితా ప్రచురణ, వార్డుల వారీగా రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తయింది. తాజాగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఉమ్మడి జిల్లాల వారీగా కలెక్టర్లతో నిర్వహిస్తున్న వరుస సమీక్షా సమావేశాలు నోటిఫికేషన్ విడుదలకు సంకేతంగా మారుతున్నాయి.

## - అధికారుల సన్నద్ధత

ఎన్నికల సామాగ్రి, ఈవీఎంల తనిఖీ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు వంటి పనులను ఈ నెల 22లోపు పూర్తి చేయాలని కమిషన్ ఇప్పటికే ఆదేశించింది. ఎన్నికల విధుల కోసం జిల్లా యంత్రాంగం ఇప్పటికే సిబ్బందిని గుర్తించి, వారికి ప్రాథమిక శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

## - ఫిబ్రవరిలో పోలింగ్?

ఒకవేళ నోటిఫికేషన్ ఈ నెల 24 లేదా 27న వెలువడితే, ఫిబ్రవరి రెండో వారంలో పోలింగ్ జరిగే అవకాశం ఉంది. మార్చిలోగా ఎన్నికల ప్రక్రియను ముగించి, కొత్త పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనివల్ల కేంద్ర ఆర్థిక సంఘం నిధులు పొందేందుకు మార్గం సుగమం కానుంది. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి రానుంది. దీంతో ప్రభుత్వం కొత్త పథకాలు లేదా అభివృద్ధి పనుల ప్రకటనలపై ఆంక్షలు అమలవుతాయి.

# వాహనదారులకు ఊరట

- చలాన్ల కోసం బలవంతం చేయొద్దు!
- బైక్ కీలు లాక్కోవడం, అడ్డగించడం చట్టవిరుద్ధం
- స్వచ్ఛందంగా కడితేనే తీసుకోండి.. లేదంటే నోటీసులు ఇవ్వండి
- పోలీసుల వసూళ్లపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు

అక్షరదర్బార్, హైదరాబాద్: ట్రాఫిక్ చలాన్ల వసూలు విషయంలో పోలీసులు అనుసరిస్తున్న తీరుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పెండింగ్ చలాన్లు ఉన్నాయనే నెపంతో వాహనదారులను వేధించడం, వారి వాహనాల కీలు లాక్కోవడం లేదా రోడ్డుపై అడ్డగించి బలవంతంగా డబ్బులు వసూలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు తేల్చి చెప్పింది. హైకోర్టు ఆదేశాల్లోని ముఖ్యాంశాలు ఏమిటంటే.. వాహనదారులు తమంతట తాముగా (స్వచ్ఛందంగా) చలాన్లు చెల్లిస్తేనే స్వీకరించాలి. అంతేకానీ, రోడ్డుపై ఆపి బలవంతం చేయకూడదు. చలాన్లు పెండింగ్‌లో ఉంటే చట్టపరంగా వారికి నోటీసులు జారీ చేయాలి తప్ప, వాహనాలను నిలిపివేసి ఇబ్బంది పెట్టకూడదు. తనిఖీల పేరుతో బైక్ తాళాలు తీసుకోవడం, వాహనదారుల పట్ల దురుసుగా ప్రవర్తించడం చట్టబద్ధం కాదని కోర్టు స్పష్టం చేసింది. నిబంధనలు అతిక్రమించి ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హైకోర్టు హెచ్చరించింది. ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయడం పోలీసుల బాధ్యత అయినప్పటికీ, ఆ ప్రక్రియలో సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలగకూడదని కోర్టు అభిప్రాయపడింది. చట్టపరమైన మార్గాల్లోనే జరిమానాల వసూలు జరగాలని సూచించింది. హైకోర్టు ఇచ్చిన ఈ స్పష్టమైన ఆదేశాలతో ఇకపై ట్రాఫిక్ పోలీసులు చలాన్ల వసూలు విషయంలో తమ పద్ధతిని మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది.



# వర్ధన్నపేటలో 100 పడకల ఆసుపత్రి

- రూ.28 కోట్లతో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన
- నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం సాకారం
- అందుబాటులోకి రానున్న కార్పొరేట్ వైద్య సేవలు

అక్షరదర్బార్, వర్ధన్నపేట: వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోంది. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి మంగళవారం భూమిపూజ నిర్వహించారు. వర్ధన్నపేట పట్టణ పరిధిలోని పల్లె బాట సమీపంలో సుమారు రూ.28 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ఆసుపత్రికి స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు వైద్యం కోసం ఇకపై దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స విభాగాలు, ప్రత్యేక వైద్య విభాగాలు, అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. "ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. ఆరోగ్యవంతమైన వర్ధన్నపేటను నిర్మించడమే నా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

**డిజిటల్ విప్లవంలో భాగంకండి!**

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915